నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 28 డిసెంబరు 2024 పేజీలు 8

# వైకాపాను వీడిన విశ్రాంత ఐఏఎస్

- సమాజ సేవ చేసేందుకే వైకాపా వీడుతున్నా..
- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో తన ఐఏఎస్ పదవి నుంచి వాలంటరీ రిటైర్‌మెంట్ చేసి కర్నూలు వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన మాజీ ఐఏఎస్ అధికారి ఎఎండి.ఇంతియాజ్ తన వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.శుక్రవారం తన రాజీనామాపత్రాన్ని పార్టీ కార్యాలయానికి పంపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయన గత కొంతకాలంగా

మిగతా 2లో



వై.ఎస్‌జగన్‌తో ఉన్న ఎఎండి.ఇంతియాజ్(ఫైల్‌ఫోటో)

## ప్రజల పై విద్యుత్ ఛార్జీల

# పెనుభారాన్ని తగ్గించండి

- సంపద ఎవరి జేబుల్లోకి పోయిందో చెప్పండి
- ప్రజల పక్షాన పోరాటాలు చేస్తాం
- విద్యుత్ ఛార్జీల పెంపు పై గళమెత్తిన వైసీపీ

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో శుక్ర వారం వైయస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, కార్యకర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణంసాయి బాబా నగర్ ఆర్చి నుంచి

మిగతా 2లో





విద్యుత్ చార్జీలను తగ్గించాలని వైసీపీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్తున్న దృశ్యం

## ప్రజల పై కూటమి ప్రభుత్వం

# ఛార్జీల బాదుడు

- ఛార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుంది
- ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి సర్కార్ విఫలం
- వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, మేయర్ బివై .రామయ్య

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ట్రూప్ అప్ చార్జీల పేరుతో చార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని వైఎస్‌ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వైకాపా కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరెంటు చార్జీల పెంపు తీర్పు నిరసనగా వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను

మిగతా 2లో





ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు,కార్యకర్తలు

## పొలం పంచాయతీలో

# పోలీస్ ట్రీట్‌మెంట్..!

- కడుపునొప్పికి శస్త్ర చికిత్స చేశారన్న వినకుండా చితకబాదారు..
- న్యాయం కావాలంటే కాసులు ఇచ్చుకోమన్నారు..?
- ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

**పెద్దకడుబూరు, (ఎమ్మిగనూరు , మేజర్ న్యూస్ ప్రతినిధి) :** పోలం పంచాయితీ అని పిలిపించి పోలీస ట్రీట్‌మెంట్ ఇచ్చారు.. కడుపుకొప్పికి శస్త్రచికిత్స జరిగిందని చెప్పినా కాలితో కడుపుపైనే తన్నారు.. న్యాయం చెయ్యండి అంటే తాను చెప్పిందే న్యాయం.. నీకు న్యాయం జరగాలంటే 10 లక్షలుఇవ్వు అని హూకూం జరిచేస్తున్నారని భాదితుడు ఆరోపించారు.. వివరాల్లోకి వెళ్లితే పెద్దకడుబూరు మండలం హెచ్ మురవణి గ్రామానికి చెందిన ఊబగడ్డ కురువ ఈరన్న కు నలుగురు కుమారులు వీరిలో పెద్దకుమారుడు ఉరుకుందుఅనే వ్యక్తికి రెండవ కుమారుడు అయిన వీరేష్‌కు పొలం అమ్మకం విషయంతో పాటు రస్తా

మిగతా 2లో

## విపత్తు నివారణకు ముందస్తు ప్రణాళిక

# సిద్ధం చేసుకోండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొనేందుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిగతా 2లో



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

## రోడ్డు నిర్మాణంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో

# కర్నూలు జిల్లా

- ఇళ్ల నిర్మాణంలో పురోగతి లేకపోతే చర్యలు
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి హౌసింగ్, రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, పంచాయతీరాజ్, సీసీరోడ్లు, ఉపాధి హామీ, ఎంఎస్ఎంఈ సర్వే తదితర అంశాలపై స్పెషల్‌ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాకలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంటర్నల్ సీసీ రోడ్ల పనులకు

మిగతా 2లో

సూర్య



# విద్యుత్ ఛార్జీల పెనుభారాన్ని తగ్గించండి

(మొదటి పేజి తరువాయి)



విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీలు

ర్యాలీగా తరలివచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్‌కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న 6 నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 1548కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. చంద్రబాబు అనేక సభల్లో జగన్ బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడడాన్ని ప్రజలు గమనించారని అయితే నేడు చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశ్నించారు. 200యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ అబద్ధపు వాగ్ధానాలతో ప్రజలు మోసపోయారని కనువిప్పు కలిగిందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని అనేక సభల్లో చంద్రబాబు ఇచ్చిన వాగ్ధానాలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని చెప్పి ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు ప్రజలతో వెన్నంటి ఉంటామని పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించేవరకు తమ పోరాటాలు ఆగవన్నారు. ఈకార్యక్రమంలో పీపీ మధుసూధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైయస్సార్‌సీపీ కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు వార్డు ఇన్‌చార్జిలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విపత్తు నివారణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోండి

(మొదటి పేజి తరువాయి)

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుంచి సంరక్షించుకొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవడంతో పాటు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోని వాగులు ఉప్పొంగడం వల్ల గ్రామాల మధ్య రహదారుల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. జిల్లాలో 21వాగులు 54గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. కుందూనదిలో కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కలవడం, వాగుల చుట్టూ ఉన్న స్థలాలు ఆక్రమణలకు గురికావడం వల్ల భారీ వర్షాలు కురిసినా వరదలు వచ్చినా నంద్యాల పట్టణం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు వీటి నియంత్రణకు ఆక్రమణలు అరికట్టడంతో పాటు ప్రమాదాల నివారణ చర్యలపై దృష్టి సారించాలన్నారు. ఆత్మకూరు డివిజన్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల పంట పొలాలు దెబ్బతిన్నాయన్నారు. గ్రామ రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్‌బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్‌వేలు ఉన్నాయని వాటిని పరిశీలీఇంచి పటిష్టతకు చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన బ్రిడ్జిలు నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవుకు రిజర్వాయర్ నుంచి నీటి ప్రవాహం వెళ్లే గొల్లలేరు వాగుపై ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు ర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,230మట్టిమిద్దెలు ఉన్నాయని భారీ వర్షాల సమయంలో సంబంధిత కుటుంబాల వ్యక్తులను అప్రమత్తం చేయాలన్నారు.

# గెలిచిన తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**పెంచిన విద్యుత్ చార్జీలపై వైసీపీ పోరుబాటలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి**



విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తదితరులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** గత ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను నిండా మోసం చేసింది అని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విమర్శించారు. వైసీపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపుపై మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌ల ఆధ్వర్యంలో ఆదోనిలోని వైసీపీ కార్యాలయం నుంచి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలపై భారం వేసిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేస్తూ విద్యుత్ కార్యాలయంముందుధర్నా నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడేమో ప్రజల నడ్డి విరిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయిందన్నారు. పేద ప్రజలపై వేల కోట్ల రూపాయలు పన్నుల భారం వేస్తుందని దీనిపై ప్రజల తరపున వైసీపీ పార్టీ ఉద్యమిస్తుందని సాయిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి, డీఈ పురుషోత్తంలకు విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు భారం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి బూటకపు హామీలను గుప్పిస్తూ, కరెంట్ చార్జీలు పెంచబోనని, అవసరమైతే చార్జీలు తగ్గిస్తానని వినియోగదారులే కరెంట్ అమ్మేలా చేస్తానంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఇదే చంద్రబాబు కరెంట్ చార్జీల హామీని తుంగలో తొక్కి ఆరు నెలల్లో దాదాపు 15వేల కోట్లు ప్రజల నెత్తిన కరెంట్ చార్జీల వేయడం దారుణమని మంత్రాలయం శాసనసభ్యులు బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్సార్సిపి పోరుబాట కార్యక్రమం మంత్రాలయంలో అబోడే హోటల్ నుంచి సర్కిల్ మీదుగా విద్యుత్ కార్యాలయం వరకు అశేష ప్రజానీకంతో కలిసి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భారీ ర్యాలీగా విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ప్రజల తరఫున నిరసన తెలియజేస్తూ, కరెంట్ చార్జీలు తగ్గించాలని, ఏడిఏ విశ్వశాంతి స్వరూప్, ఏఈ గోవిందులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలి, పథకాలు అమలు చేయకుండా ప్రజల నుంచే వసూళ్లకు దిగడం అత్యంత హేయమని,ఎన్నికల సమయంలో బాబు చెప్పిన షూరిటీ అంతా బోగస్, బాదుడు మాత్రం గ్యారంటీ అని, రానున్న జమిలి ఎన్నికల్లో ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలో వైఎస్సార్సిపి విజయం సాధించడమే కాకుండా, 5వ సారి కూడ ఎమ్మెల్యేగా నేనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మండల కన్వీనర్ భీమిరెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, బుధూరు మల్లికార్జున రెడ్డి, న్యాయవాది గురురాజారావు, రోగెప్ప, సర్పంచులు భీమయ్య, వీరారెడ్డి, అంజి,లింగారెడ్డి, బూదూరు జక్కయ్య, గోపినాథ్, లక్ష్మయ్య, బొంబాయి శివ రాము, రామాంజి నాలుగు మండలాల ముఖ్య నాయకులు, ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటీసీ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల పై కూటమి ప్రభుత్వం ఛార్జీల బాదుడు

(మొదటి పేజి తరువాయి)

వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. అధికారంలోకి వచ్చి చార్జీలను పెంచుతూ పేద ప్రజలను కూటమి సర్కార్ పీడిస్తుందన్నారు. కరెంటు చార్జీలు పెంచి దాదాపు 15 వేల కోట్ల రూపాయల ప్రజలపై రుద్దడం బాధాకరం అన్నారు. అనంతరం నగర మేయర్ బీ.వై రామయ్య మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత నుండి నేటి వరకు సుమారు 75 వేల కోట్ల రూపాయలను అప్పు చేశారని అన్నారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తానని చెప్పిన పెద్దమనిషి చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ చంద్రబాబు సర్కార్ చూసి చూడకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్ర పవన్ సర్కార్‌లు మాత్రం కాలం గడుపుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి,అహమ్మద్ అలీ ఖాన్,కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, రాజేశ్వర్ రెడ్డి,జిల్లా గ్రంథాల య సంస్థ మాజీ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ తో వైకాపా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు ర్యాలీ ఎస్టిబిసి కళాశాల నుండి నరసింహారెడ్డి నగర్ లోని విద్యుత్ భవన్ వరకు కొనసాగింది.

# వైకాపాను వీడిన విశ్రాంత ఐఏఎస్

(మొదటి పేజి తరువాయి)

పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో బంధువులు, మిత్రులతో చర్చించి రాజకీయ రంగానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానే తప్ప ప్రజా సేవకు కాదన్నారు. వైసీపీలో తనకు సహకరించిన ప్రతి కార్యకర్తలకు, కర్నూలు నగర ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. తాను రాబోయే రోజుల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు.

# పొలం పంచాయతీలో పోలీస్ ట్రీట్‌మెంట్ ..!

(మొదటి పేజి తరువాయి)



విషయంపై తగాద పుట్టింది.. ఈవిషయంలో పోలీసులు ఆశ్రయించారు. వారు 25 రోజులుగా పంచాయితీ పేరుతో నాన్చుతూ వచ్చారు . అయితే శుక్రవారం ఉదయం భాదితుడు ఉరుకుందును తన కుమారులతో స్టేషన్‌కు రామ్మని కబురు పంపారని భాధితుడు విలేఖర్లకు వెల్లడించా రు. తనకు న్యాయం చెయ్యండి పొలం రస్తా రాసిస్తా అన్న వినకుండా అక్కడి పోలీసులు ట్రీట్‌మెంట్ అందించారు అని బాదితుడు ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో రోదించారు.. ఇటీవలే కడుపుకు శస్త్ర చికిత్స చేవారన్నా వినకుండా కొట్టారని చెప్పుకొచ్చారు. వయస్సు మీదపడిందని కూడా చూడకుండా సివిల్ పంచాయితీలో ఇలా పోలీసులు కలుగజేసుకోవడం ఏంటని ప్రజా సంఘాలు కూడా విస్తుపోతున్నాయి.. తనకు న్యాయం జరగాలంటే 10 లక్షలు ఇవ్వాల్సిందే అని అక్కడి పోలీసులు అనడం చాలా భాదేసిందన్నారు. తనకు అంత స్తోమత లేదన్నా వినకుండా కొట్టారని ఇంతలో తనకు వాంతులు రావడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నా అంటున్నారు ఉరుకుందు ..ఇక్కడి వైద్యులు కూడా తన చేరికకు ఎంఎల్‌సి ఇవ్వడానికి ముందుగా నిరాకరించినా తదుపరి అందించారని తెలిపారు..

# రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కర్నూలు జిల్లా

(మొదటి పేజి తరువాయి)

సంబంధించి జిల్లాలో 813సీసీరోడ్ల పనుల, 17అప్రోచ్‌రోడ్ల పనులకు గాను ఇప్పటి వరకు 682 పనులు పూర్తి చేసి 82శాతం పురోగతి సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. హౌసింగ్‌కు సంబంధించి జనవరి జనవరి 3న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తయిన లక్ష ఇళ్లను ప్రారంభించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణలలో కొంత కదలిక వచ్చిందని, అయితే పూర్తిస్థాయిలో ప్రోగెస్ లేదని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం చేఇస వచ్చే 20రోజుల్లోపు పూర్తి చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ రామచంద్రారెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, డీపీవో భాస్కర్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన డిఎస్పి



పోలీసు స్టేషన్‌లో రికార్డులు తనిఖీ నిర్వహిస్తున్న డిఎస్పీ

**గడివేముల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గడివేముల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు నంద్యాల డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని మరియు గ్రామాలలో రౌడీషీటర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో నాటుసారా, మట్కా, పేకాట లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు. మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో రికార్డును పరిశీలించి సద్విత్రీయ వ్యక్తం చేశారు. ఇక్కడి క్రమంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నాగార్జున రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి
# గంధం ఉత్సవాలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కోతికొండ గ్రామంలో దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా శుక్రవారం స్వామివారికి గంధం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కోతికొండ డిసెంబర్ చివరి వారంలో దస్తగిరి స్వామి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా దస్తగిరిస్వామి దర్గా వద్దకు వెళ్లి గంధం ఉత్సవాలు నిర్వహించారు. మామిళ్ళకుంట్ల, తుగ్గలి, ఎద్దులదొడ్డి, రాతన, రాతనకొత్తూరు తదితర గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.


దస్తగిరిస్వామి దర్గా

# ఛార్జీలను పెంచిన ఘనుడు జగన్‌రెడ్డి
## – టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ



మాట్లాడుతున్న మాజీ టీడీపీ కృష్ణమ్మ

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్:** జగన్ రెడ్డి హయాంలో 2019 నుండి 2024 వరకు మొత్తంగా పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచారని మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలకుషాక్ ఇచ్చారు. ఒక్కసారిగా 15శాతం విద్యుత్ చార్జీలను పెంచిన ఘనుడు జగన్‌రెడ్డి అన్నారు. పిచ్చి తుగ్లక్ తాను ఏమాత్రం తీసిపోను అని జగన్ మరోసారి రుజువు చేశారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలను తన పార్టీ నాయకులతో తానే ధర్నా చేస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ప్రజలు ఇచ్చిన షాక్‌కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారన్నారు. జగన్ రెడ్డి హయాంలో పెంచాల్సినవి వారి హయాంలో పెంచాల్సిన చార్జీలపై జగన్‌రెడ్డి అందుకు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రంను
# వినియోగంలోకి తీసుకురావాలి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** నన్నూరు ఆరోగ్య ఉప కేంద్రంకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని టిడిపి నాయకులు కోరారు. మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న ఆరోగ్యఉపకేంద్రమును మండల అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి, టిడిపి నాయకులు విజయుడు శుక్రవారం పరిశీలించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రం శిథిలావస్థ స్థితికి చేరుతుందని మరమ్మత్తులు చేయించి తిరిగి ఆరోగ్యపు కేంద్రంలో ఉపయోగించడం వలన కాలనీలోని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో అందుతాయని తెలిపారు.

## నందిపాడు, కనకాద్రిపల్లె సచివాలయాలను
# సందర్శించిన శివారెడ్డి


రికార్డులను తనిఖీ చేస్తున్న శివారెడ్డి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్:** కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె, నందిపాడు గ్రామాల సచివాలయమును నంద్యాల డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి సందర్శించడం జరిగింది. సంబంధిత సచివాలయ సిబ్బందితో ఎం.ఎస్.ఎం ఈ సర్వే, పి.ఎ.సి.ఎస్ సర్వే, ఎస్సీ కాస్ట్ సర్వే లిస్టు పబ్లికేషన్, ఈ సర్వీసెస్ పెండింగ్ చలానాలు మరియు ఇతర సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఎంపీడీవో జీవి ప్రసాద్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోండి




**ఓర్వకల్లు. మేజర్‌న్యూస్ :** రైతుల కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ షర్మిలారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పాల్గొని రైతుల నుంచి వినతులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల సర్వేర్ శంకర్ మాణిక్యం, కాల్వబుగ్గ ఆలయ ఈవో మద్దిలేటి, గ్రామ రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు విలేజ్ సర్వేర్లు గ్రామ టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రఫీ శతజయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** అమరగాయకుడు, హిందీ పాటల చక్రవర్తి మహమ్మద్ రఫి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ హిందీ పాటల్లో ఆయన స్వరం మేటీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మియా, గాయకులు ఇబ్రహీం, ఎల్లప్ప, సుధాకర్, ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, బాలవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లా ట్రెజరర్‌గా మహమ్మద్ జుబేర్ ఎన్నిక

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా పని చేస్తున్న మహమ్మద్ జుబేర్ నంద్యాల జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ట్రెజరర్‌గా ఏకగ్రీవంగా కమిటి సభ్యులచే ఎన్నిక అయినట్లు సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం గత రెండు రోజుల క్రితం నంద్యాలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ అధ్యక్షతన ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కమిటిలో జిల్లా అధ్యక్షుడుగా మధుసుధన్, ప్రధాన కార్యదర్శిగా మధుశేఖర్, ఉపాధ్యక్షుడుగా సుబ్రమణ్యం, ట్రెజరర్‌గా మహమ్మద్ జుబేర్, సెక్రటరీగా మధుకుమార్, కార్యదర్శిగా దివ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ సమస్యల పరిష్కారానికి తమవంతుగా పోరాటం చేస్తామని అన్నారు. ఎన్నికైన సభ్యులను అభినందించారు.


ఎన్నికైన సభ్యులతో ఎస్ఈ మనోహర్

# హాట్ స్పాట్

## నాకు ఆత్మహత్యే శరణ్యం
### వృద్ధ మహిళా రైతు ఉడుములపాడు రంగమ్మ



అర్జీలను స్వీకరిస్తున్న తహశిల్దార్ (ఇన్‌సెట్‌లో) ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళా రైతు రంగమ్మ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** తనకు ఉన్న పొలంలో ఉన్న బారు బావి ద్వారా పొలాన్ని సాగుచేసుకుంటున్నానని, అయితే బోరు చెడిపోవడంతో బోరును మమ్మత్తులు చేయడానికి బోరును బయటకు తీయడానికి పైన విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగిస్తే బోరును మరమ్మతులు చేయించుకొని పొలాన్ని సాగుచేసుకొని జీవిస్తానని, లేని ఎడల తనకు ఆత్మహత్యే శరణ్యమని గార్లదిన్నె గ్రామానికి చెందిన ఉడుములపాడు రంగమ్మ శుక్రవారం మాధవరం గ్రామంలో తహశిల్దార్ భారతి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వృద్ద మహిళా రైతు ఉడుములపాడు రంగమ్మ మాట్లాడుతూ తనకు సర్వే నెంబర్-563లో 1.93 ఎకరాల పొలం ఉందని, అందులో బోరుబావి నుండి పొలాన్ని సాగుచేసుకుంటూ జీవిస్తున్నారని, అయితే గత కొంతకాలంగా బోరు చెడిపోవడంతో, బోరును రిపేరి చేయించుకోవడానికి బోరుకు పైన విద్యుత్ తీగలు ఉండటంతో బోరును బయటకు తీయడానికి వీలు లేదని, ఇదే విషయాన్ని సంబందిత విద్యుత్ అధికారులకు విద్యుత్ తీగలు తొలగించాలని ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, ఇంకా తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆమె వాపోయారు. కావున విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తన పొలం ఎండిపోతుందని, తనకు ఆసరాగా ఉన్న పొలం ఎండిపోతే తాను బ్రతకడం కంటే చనిపోవడం తప్పా మరే మార్గం లేదని తహశిల్దార్ భారతికి ఫిర్యాదు చేశారు. కావున తనపై దయఉంచి విద్యుత్ తీగలను తొలగించాలని వృద్ధ మహిళా రైతు ఉడుములపాడు రంగమ్మ వేడుకుంది. అంతకుముందు రెవెన్యూ సదస్సులలో ప్రజలు, రైతుల నుండి వచ్చిన అర్జీలను, ఫిర్యాదులను తహశిల్దార్ భారతి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మినారాయణ, కరణం మాధవరం స్వామి, మాజీ డీలర్ రమణయ్య, గోవిందు, ఆర్ఐ సుజాతభాయి, విఆర్ఓ రామానాయుడు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో పదిసార్లు
# విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనుడు వైఎస్ జగన్


మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనుడు వైఎస్ జగన్ అని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని పిచ్చి తుగ్లక్‌లా పాలించిన జగన్ విద్యుత్ చార్జీల పెంపుపై ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. గతంలో జగన్ 10సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని విమర్శించారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ ధర్నాలు చేస్తుండటంతో ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. కేవలం ఉనికి కోసమే జగన్ ఇలాంటి చౌకబారు కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఇకనైనా వాటికి స్వస్తిపలికి నిజాలు ప్రజలకు వివరించాలన్నారు.

## ఖాతాదారులు ఈ-కేవైసీ చేయించుకోవాలి


సింగం శ్రీనివాసులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉప్పర్లపల్లె ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఖాతాదారులు సంబంధిత సచివాలయాల్లో తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని పత్తికొండ జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ చీఫ్ మేనేజర్, ఉప్పర్లపల్లె సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి సింగం శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జొన్నగిరి సొసైటీ భవనంలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలోని ఖాతాదారులు తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వ రాయితీలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో గిడ్డయ్య, ఉద్యోగులు నాగరాజు, సురేంద్ర, గిరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలపై మాట్లాడే హక్కు వైసీపీ లేదు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** విద్యుత్ ఛార్జీలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ విధానంపై అవగాహన లేని కారణంగా ఇష్టానుసారంగా విద్యుత్ ఛార్జీలు పెంచి నేడు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేసిందన్నారు. గతంలో జగన్‌రెడ్డి 10సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి అని అన్నారు.


మాట్లాడుతున్న కునిగిరి నీలకంఠ

# పోరుబాటతో ప్రజా సమస్యలపై పోరాడతాం

- విద్యుత్‌ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ
- బైక్ ర్యాలీకి అనుమతించని పోలీసులు
- ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం



విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సూపర్‌సిక్స్‌తో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేలా పాలన సాగిస్తుందని, ప్రజావ్యతిరేక విధానాలను చేపట్టే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరుబాటతో పోరాడుతామని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపుకు కూటమి ప్రభుత్వ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తు మాజి ఎమ్మెల్యే శిల్పా, వైసిపి నాయకులు అహ్మద్ హుశేన్‌లు వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పోరుబాటు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.పోరుబాటలో భాగంగా బైక్ ర్యాలీకి పోలీసులు అనుమతించకపోవడంతో వైసిపి నాయకులకు వాగ్వాదం జరిగింది. వైసిపి పార్టీ కార్యాలయం నుంచి గౌడు సెంటర్ , రఘునాథ్ సెంటర్, నంద్యాల టర్నింగ్ మీదుగా విద్యుత్ కార్యాలయాన్ని చేరుకొని నిరసన తెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ భూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. సూపర్‌సిక్స్‌తో ప్రజలను మభ్యపెట్టి ఆపథకాల ఊసే లేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ఇష్టానుసారంగా పాలన సాగిస్తే సహించేది లేదని, ఓడినా, గెలిచినా అండగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి తీర అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెనుభారం మోపాలని చూస్తే ఊరుకోమని, కూటమి ప్రభుత్వం తన ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా ఇంత వరకు వేయలేదని వాటిపై కూడా పోరాటాలు చేసి కూటమి ప్రభుత్వ నయవంచన పాలనను ప్రజలకు బట్టబయలు చేస్తామని అన్నారు. ఓడినా, గెలిచినా అన్ని వేళల అందుబాటులో ఉండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. అనంతరం ఆత్మకూరు పట్టణ శివార్లలో జరిగే ఇజ్‌తెమా పనులను శిల్పా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కాటసాని రాంభూపాల్‌రెడ్డి కట్ చేశారు. అనంతరం వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు, కల్లూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## పత్తికొండ ఆర్.డి.ఓ భరత్‌నాయక్‌ను కలిసిన వీరభద్రగౌడ్



ఆర్.డి.ఓ భరత్ నాయక్ తో వీరభద్ర గౌడ్

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ ను కలిసి నియోజకవర్గంలో ఎండియు, రేషన్ డీలర్లపై చర్చించారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రేషన్ దుఖానాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని ఆయా గ్రామాల్లో మంచి వ్యక్తులకు రేషన్ దుఖానాలను కేటాయించాలని అన్నారు.అలాగే ఎండియు ఆపరేటర్ల ద్వారా బియ్యం పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్ డి ఓ భరత్ నాయక్ ను టీడీపీ నాయకులు రాంనాథ్ యాదవ్, సాలిసాబ్,రవి,సుధాకర్ లు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాము యాదవ్,అంజి,అంబన్న లు పాల్గొన్నారు.

## పవర్‌లో ఉన్నప్పుడు పవర్ కనబడలేదా...?

### – జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప



సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప

**ఆదోని, మేజర్‌న్యూస్:** వైసీపీ పవర్‌లో ఉన్నప్పుడు పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి విద్యుత్ పవర్ గురించి మాట్లాడిన దాఖలాలు ఎక్కడ అని ఆదోని జనసేన ఇంచార్జీ మల్లప్ప ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక జనసేన కార్యాలయలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదోని వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఎలక్ట్రిసిటి కార్యాలయం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల మీద ఐదు ఏళ్ల కాలంలో పదిసార్లు పెంచి బారమైనప్పుడు ఎందుకు ధర్నా చేయలేదో, వారి ముఖ్యమంత్రిని ఎందుకు ప్రశ్నించలేదో ప్రజలకు చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం నేటికి విద్యుత్ చార్జీల పెంచలేదని, వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన సిఫారసు మేరకే ఎలక్ట్రిసిటి రెగ్యూలేటరీ కమీషన్ నేడు అమలు చేసిందన్నారు. ఎన్నికల ముందు డిస్కాంలకు రూ.6702 కోట్లు సర్దుబాటు చార్జీల కింద చెల్లించాలని సిఫారసు చేస్తే, ఎన్నికల కోడ్‌తో ఆగిపోగా, కూటమి ప్రభుత్వం రాష్ట్రం అంధకారం కాకూడదని ఉద్దేశ్యంతో ఎలక్ట్రిసిటి రెగ్యూలేషన్ కమీషన్‌కు చెల్లించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి 9గంటల ఉచిత విద్యుత్ అని దగా చేసిందని, రైతులకు గిట్టుబాటుధర కల్పించలేదన్నారు. ఏన్డీయే ప్రభుత్వం రైతుల పట్ల, ప్రజల పట్ల చిత్తశుద్ధితో ఉందని, కూటమి ప్రభుత్వంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డాక్టర్ చేసిన కబ్జాను ఎమ్మెల్యే పార్థసారథి 24గంటల్లో రిజిష్టర్‌ను రద్దు పరచి తన నిజాయితీని చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు రేణు వర్మ, పులిరాజు,చిరుత, రాజశేఖర్, ఉరుకుందు, శ్యామ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద పోలీసు స్టేషన్ పరధిలోని చిన్నహ్యాట గ్రామ కొండలో ఏడుగురు పేకట రాయళ్ళను అరెస్టు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.కొండలో గుట్టుగా పేకాట ఆడుతున్న విషయంపై సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి ఏడుగురి వ్యక్తులను పట్టుకుని వారి వద్ద రూ.19,590 నగదును స్వాధీనం చేసుకుని ఆరు మోటార్ బైక్‌లను సీజ్ చేసి కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం

### – ఈ ఆదివార సాయంత్రం 5.30గంటలకు మీ జీ తెలుగులో




**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్‌బాస్టర్ మూవీలో వచ్చేస్తోంది. నేచులర్ స్టార్‌నాని, ప్రియాంకమోహన్ నటించిన సరిపోదా శనివరాం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5.30గంటలకు జీ తెలుగులో మాత్రమే. వివేక్ ఆత్రేయ దర్శకత్వలలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంకమోహన్ హీరోహీరోయిన్లుగా నటించగా, ఎస్.జె.సూర్య, మురళీశర్మ, సాయికుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీరాజా, అభిరామి, ఆదితిబాలన్, అజయ్‌ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. టాలీవుడ్ బ్లాక్‌బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీ తెలుగుతో కలిసి ఈ ఏడాది మీరూ ఘనంగా ముగించేయండి.



ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పిఒ

## ప్రభుత్వ పాఠశాలను ఐటిడిఏ పిఒ ఆకస్మిక తనిఖీ

### – ఉపాధ్యాయునికి మెమో

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఐటిడిఏ పిఒ వెంకట శివప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని చెంచు గూడెంలో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయుడు సుమంత్ అక్కడ విధులు నిర్వహించకుండా పాఠశాలకు తాలం వేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పాఠశాలలో ఆయన విధులు నిర్వహిస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పాఠశాలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పాఠశాల సమస్యలు, గిరిజన గూడెం ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ పాఠశాలను సందర్శించారు.

## మాజీ ప్రధానికి ఘననివాళులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమళ్ళ రహీం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమళ్ళ రహీం మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త అని అన్నారు. దేశాభివృద్ధికి ఆయన చేసి సేవలు మరువలేనివని అన్నారు. సమాచార హక్కు చట్టం -2005, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం లాంటి గొప్ప చట్టాలు రావడానికి మన్మోహన్ సింగ్ కారణమని కొనియాడారు. ఇలాంటి నాయకులను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి శివశంకర్, చాబోలు శివ, శివనారాయణ, ఆటోనగర్‌వాసు, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.




దివంగత నేత మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆకుమళ్ళ రహీం

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

### ఏపిఎస్ఎస్‌డిసిఎల్ ఛైర్మెన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



అధికారుల నుండి వివరాలను తెలుసుకుంటున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను అందించేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఏపి సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయం నందు 2వ బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో నుండి ఇప్పటి వరకు జరుగుతున్న సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ బోర్డు మీటింగ్‌లలో ఇది 220వది కాగా ఈ బోర్డు మీటింగ్‌లో రాష్ట్రంలోని జిల్లాల వారిగా రైతులకు అందించే సీడ్స్ వివరాలపై, ఉద్యోగుల పదోన్నతికి సంబందించి, బోర్డు మీటింగ్ అజెండాలోని అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో ఏపిఎస్ఎస్‌డిసిఎల్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్.ఢిల్లిరావు ఐఏఎస్, డైరెక్టర్లు కమతం కాటమయ్య, జగదీశ్వరి, బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదు


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలపై కరెంటు ఛార్జీలు పెంచి వారిపై పెనుభారం మోపిన కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. విద్యుత్ ఛార్జీల బాదుడును నిరసిస్తూ శుక్రవారం వైసీపీ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. చెన్నమ్మ సర్కిల్ నుంచి విద్యుత్ కార్యాలయం వరక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతర విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నమ్మ సర్కిల్‌లో టీడీపీ నాయకుల సంప్రోక్షణ


సంప్రోక్షణ టీడీపీ నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విఫలమైందంటూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇటీవల ధర్నా చేసిన చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాన్ని శుక్రవారం టీడీపీ నాయకులు పసుపు నీటిలో శుద్ధి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకలు పెరుగు పురుషోత్తంరెడ్డి, డి.రామాంజనేయులు, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఎన్.వి.రామక్రిష్ణ, ఫిరోజ్, టైలర్ నాగరాజు, రవిప్రకాష్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, పోలిరెడ్డి, శ్రీను, రవి, మౌలాలి, ఖాజాబందెనవాజ్, ఖాజామియా, మహబూబ్‌బాష పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం


నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బండిఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్:** భారత్ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బియ్యగారి జాహిద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా దేశానికి సేవలందించరన్నారు. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరని ఆయన సేవలను కొనియాడారు. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేసి ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించరాన్నారు. ఈ కార్యక్రమంలో పాల మాభూస,మాలిక్ పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలపై వైసీపీ పోరుబాట

- లాంతర్లను చేతబట్టి ర్యాలీ నిర్వహించిన వైసిపి నాయకులు
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి, శశికళ కృష్ణమోహన్‌లు



విద్యుత్ ఛార్జీలపై లాంతర్లతో ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి, మహిళా నాయకురాలు

**ఆలూరు, మేజర్ న్యూస్:** టీడీపి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కాకముందే కరెంటు చార్జీలు పెంచి పేదలపై భారం మోపారని పెంచిన కరెంట్ ఛార్జీలకు నిరసనగా ప్రభుత్వంపై పోరుబాట పెట్టామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణ మోహన్‌లు అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలో స్థానిక విశ్రాంతి భవనం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఏ.ఈ సంతోష్ కు వినతిపత్రం అందించారు.ముందుగా వైసిపి కార్యకర్తలు,నాయకులతో కలిసి ఎమ్మెల్యే విరుపాక్షి లాంతర్లను చేతబట్టి కరెంటు చార్జీలు పెంచితే ప్రజలు ఇళ్లలో దీపాలు పెట్టుకోవాలని అన్నారు.వైసీపీ హాయంలో కరెంట్ చార్జీలను పెంచినప్పుడు చంద్రబాబు టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని చెప్పి ఇప్పుడు ట్రూ అప్ చార్జీల పేరిట వందల రూపాయలు పెంచారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే ఒకసారి పెంచితే ఇంకా నాలుగున్నర ఏళ్లలో ఎన్ని సార్లు పెంచాలని అన్నారు. చంద్రబాబు ఇప్పటికే లక్షల కోట్లు అప్పులున్నాయని ఉన్న నిధులంతా అమరావతి అభివృద్ధి కి ఇస్తే రాయలసీమ,కోస్తా, శ్రీకాకుళం జిల్లాల సంగతి ఏమిటని ఎటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండానే లక్షల కోట్ల అప్పులు చేస్తున్నా రని అన్నారు.కావున టీడీపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకటేష్, (యువ నాయకుడు బుసినే చంద్ర శేఖర్, ఎంపీపీ లు కమ్మరచేడు వీరేష్, లుముంబా, రామాంజనేయులు, జడ్పిటిసి కిట్టు, మండల కన్వీనర్ మారయ్య, షఫీ ఉల్లా, భాస్కర్, కుమార్‌స్వామి, శ్రీరాములు, అరికెర వీరేష్, నాగప్ప, గిరి, హార్దగేరి శీనప్ప, వెంకటేష్, గోవర్ధన్, సేకన్న, కురువల్లి శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : ఏ.డి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏడి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లు ఆదా, పర్యావరణాన్ని కాపాడవచ్చునని అన్నారు. ఈ పథకం వల్ల గృహ వినియోగదారుడే ఉత్పత్తిదారుడిగా అమ్మకందారుడిగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఒక కిలోవాట్ కు రూ.30 వేలు,రెండు కిలోవాట్ కు రూ .60 వేలు, మూడు కిలోవాట్ కు గరిష్టంగా రూ. 78 వేలు కేంద్రప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. మూడు కిలోవాట్ ల సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేయదానికి సుమారు రూ.1.80 లక్షలు ఖర్చు వస్తే అందులో రాయితీ రూ.78 వేలు పొందవచ్చని మిగిలిన మొత్తానికి ఎలాంటి పూచి లేకుండా బ్యాంకులు రుణాన్ని అందిస్తాయని అన్నారు.శుక్రవారం పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ లైన్ లో గృహ వినియోగదారుడు కిరణ్ కుమార్ రెడ్డి తమ ఇంటిపై మూడు కిలోవాట్ ల సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోగా వాటిని పరిశీలించి రాయితీ రూ.78 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహాలపై వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ను అమర్చుకోవడం ద్వారా వినియోగదారుడు తమకు కావాల్సిన విద్యుత్ ను వాడుకొని మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునని అన్నారు. పట్టణంలో మొదటిసారిగా కిరణ్ కుమార్ రెడ్డి , మండలంలో అంబాపురం గ్రామంలో ఈదుల చిన్నమ్మ సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంతో వారిని ఏడి మధుసుధన్ రెడ్డి, ఏఈ లు పుల్లయ్య,శ్రీనివాసులు అభినందించారు.

## గుబ్బం వారి పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే


వధూవరులతో ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు పట్టణంలో మాజీ జడ్పిటిసి గుబ్బం దేవేంద్రప్ప సోదరుడు ఉసేనప్ప కుమార్తె పెళ్లి వేడుకల్లో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు నియోజకవర్గ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని మహిళలకు పెళ్లికానుక అందించాలని అన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారయ్య, అనిల్,గిరి,వీరేష్,నాగప్ప లు పాల్గొన్నారు.

# పేదలపై చంద్ర 'బాదుడే' బాబు..!!

- ★ చంద్రబాబుకు పోలవరం, అమరావతి జపం
- ★ పాలన చేతకాకనే జగన్ పాలనపై విమర్శలు
- ★ అన్నీ జగనన్న చేసుంటే ఆరు నెలలుగా మీరేమి చేస్తున్నారు
- ★ ప్రజల చెవ్విలో పూలు పెట్టకు.. అంతా గమనిస్తున్నారు
- ★ విద్యుత్ ఛార్జీల పెంపుపై వైకాపా ఆందోళనలో బుట్టారేణుక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పథకాలు అందిస్తాం .. రాష్ట్ర ఖజానాకు సంపదసృష్టిస్తాం.. అని ఉపన్యాసాలు ఇచ్చిన కూటమి పాలకులు అధికారంలోకి వచ్చి ఆరునెలలగా పేద ప్రజలకు సంక్షేమం అందించకపోగా చంద్ర ' బాదుడు ' అనే బాదుడు పథకాలు ప్రవేశ పెడుతున్నారే తప్ప రాష్ట్రంలో సంక్షేమం , అభివృద్ధి ఏ మాత్రం చెయ్యలేదని వైకాపా ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ ఆదేశాల మేరకు కూటమి పాలన పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వైకాపా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహం కూడలికి చేరుకుని మహానేతకు గజమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల మీదుగా శ్రీనివాస సర్కిల్, మార్కెట్‌యార్డు కూడలి నుండి విద్యుత్ ఏడి కార్యాలయంకు పార్టీ శ్రేణులతో చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నిరసన చేపట్టారు అనంతరం వినతులతో కూడిన పత్రాన్ని ఏడికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికంటే పోలవరం, అమరావతి రాజదాని జపం తప్ప మరోకటి కనిపించదని దుయ్యబట్టారు. వాటితో సొంతింటి ఖజానా నింపుకోవడంలో శ్రద్ధ ఉంది అని ఆరోపించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై , సాగునీటి, తాగునీటి వనరులు సమకూర్చే ఆలోచన కూడా చెయ్యలేదన్నారు.



నిరసనతో కధం తొక్కిన వైకాపా శ్రేణులతో బుట్టా

ఆరునెలలుగా కూటమి పాలకులు ప్రజలకు అందించిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఇలా పథకాలు అందించలేదని ప్రశ్నిస్తున్న ప్రజల గొంతుక అయిన వైకాపా అధినేత వైఎస్ జగనన్నపై విషం కక్కడం తప్ప మరో పనిలో నిమగ్నం కాలేకపోతున్నారని ధ్వజమెత్తారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకుంటూ నాలుగవసారీ ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చినా ఇచ్చిన హామీలు ప్రజలకు అందించలేని చంద్రబాబు బాదుడు పాలన మాత్రం ప్రజలు అర్థం అయ్యిందన్నారు. అంతకుముందు వైకాపా పార్టీ నాయకులు వై.రుద్రగౌడు, బిఆర్ బసిరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, సునీల్‌కుమార్ లు మాట్లాడుతూ చంద్రబాబుకు ఎన్నికల ముందు ప్రజలకు ఇస్తానన్న సూపర్‌సిక్స్ పథకాలు అమలుకు చేతకాకా పొద్దస్తమానం జగనన్నపై పడి ఏడుస్తూ ఉంటారని ఎద్దేవ చేశారు. చేతనైతే జగనన్నలా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపాలి కాని తన కుల మీడియాను అడ్డుపెట్టుకుని జగనన్నపై పడి అసత్య ఆరోపణలు చెయ్యడం చేతకానివారు చేసి పనిగా వారు అభివర్ణించారు. ముందుగా మిమ్ములను గెలిపించిన జనాల చెవిలో పూలు పెట్టకుండా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమపథకాలు అమలుపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు మన జగనన్న ఎప్పుడు తోడుగా నిలుస్తారని . అవసరం అయితే పోరుబాట పడతారని అందుకు జగనన్న సైనికులు ఎల్లవేళల సిద్దంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, బుట్టా



మన్మోహన్ సింగ్ చిత్రపటం ముందు నివాళి

శివనీలకంఠప్ప, కెఆర్ లక్ష్మికాంతారెడ్డి, శివారెడ్డిగౌడు, నజీర్ అహమ్మద్, నాగేశప్ప, కాశీంబేగ్, వెంకటాపురం బజారి, శివప్రసాద్ , రుద్రాక్షల బజారి, కృష్ణారెడ్డి ,కాశిరెడ్డి , ముగతి విరుపాక్షిరెడ్డి,నదీ కైరవాడి కృష్ణమూర్తి, రియాజ్‌అహమ్మద్, మన్సూర్‌బేగ్, సయ్యద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప ఆర్థిక వేత్త మాజీ ప్రదాని మన్మోహన్‌సింగ్ : బుట్టా

తన రాజకీయ జీవితంలో బారతదేశానికి ఆర్థిక మంత్రిగానే కాకుండా 10 ఏళ్లు దేశ ప్రదాని గా సేవలు అందించిన మాజీ ప్రదాని మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టా రేణుక పేర్కొన్నారు. ఈరోజు ఆయన బౌతికంగా దేవానికి దూరం అయిన వారు తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశభవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగం అవుతున్నాయన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని కోల్పోవడం భాదాకరంగా ఉందన్నారు. ఆయన చిత్రపతానికి పూలమాలవేసి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. రెండు నిమిషాల పాలు మౌనం చేపట్టి మాజీ ప్రదాని ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

### పేదరికం (పావర్టీ)

(గత సంచిక తరువాయి.....)

**7. భారతదేశంలో పేదరికం అంచనా దేని ద్వారా నిర్వహించబడుతున్నది?**

ఎ. సిఎస్ఓ బి. ఎన్ఎస్ఎస్ఓ
సి. ప్లానింగ్ కమిషన్
డి. నీతి ఆయోగ్ టాస్క్‌ఫోర్స్ జవాబు : డి

**8. 2011 జనాభా లెక్కల ప్రకారము భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఎంతశాతం ఉన్నారు?**

ఎ. 22% బి. 32%
సి. 42% డి. 43.5%
జవాబు : ఎ

**9. దారిద్ర్యరేఖ అంశాన్ని సమీక్షించేందుకు ఏ కమిటీని ఏర్పాటు చేసారు?**

ఎ. దత్ కమిటీ బి. వాంఛూ కమిటీ
సి. రంగరాజన్ కమిటీ
డి. సురేష్ టెండూల్కర్ కమిటీ జవాబు : డి

❍ వివరణ : పేదరిక రేఖ భావనను సమీక్షించేందుకు సురేష్ టెండూల్కర్ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ తన నివేదికను 2009లో ప్రకటించింది. ఈ కమిటీ ప్రకారం పేదరికశాతం 37.2గా ఉంది. గ్రామీణ పేదరికం 41.8%గా, పట్టణ పేదరికం 25.7%గా అంచనా వేసింది.

❍ వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధిని సమీక్షించడానికి వాంఛూ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలని సిఫార్సు చేసింది.

❍ భారతదేశంలో లైసెన్సింగ్ వ్యవస్థ పనితీరుపై విచారణ నిమిత్తం దత్‌కమిటీని ఏర్పాటు చేసారు.

❍ సురేష్ టెండూల్కర్ కమిటీ నివేదికపై వచ్చిన విమర్శల కారణంగా భారత ప్రభుత్వం 2011-12 లో రంగరాజన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను 2014లో సమర్పించింది.

**10. ప్రధానమంత్రి ముద్రా యోజన (పిఎమ్ఎమ్‌వై) అనేది 'నిధులు లేని వారికి నిధులు' అందించే పథకము. ముద్ర యొక్క పూర్తి రూపం ఏమిటి?**

ఎ. మీడియం యూనిట్స్ డెవలప్‌మెంట్ మరియు రీస్ట్రక్చరింగ్ ఏజెన్సీ లిమిటెడ్
బి. మైక్రోయూనిట్స్ డెవలప్‌మెంట్ & రీస్ట్రక్చరింగ్ ఏజెన్సీ లిమిటెడ్
సి. మీడియం యూనిట్స్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్
డి. మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ & రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్ జవాబు : డి

❍ 2015 ఏప్రిల్ 8న ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు.

❍ నిధులు లేనివారికి నిధులు సమకూర్చడం ఈ పథకం ఉద్దేశ్యం.

❍ తక్కువ నిధులతో కూడిన సంస్థలకు సరసమైన క్రెడిట్‌ను అందించడం ఈ పథకం లక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, సహకార బ్యాంకులు మొదలైన వాటినుండి చిన్న రుణ గ్రహీత క్రెడిట్ పొందేలా ఈ పథకాన్ని రూపొందించారు.

❍ తయారీ, ప్రాసెసింగ్ మొదలైన ఏదైనా ఆదాయ-ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి వ్యాపార ప్రణాళికను కలిగి ఉన్న భారత పౌరులు ఎవరైనా ప్రధానమంత్రి ముద్రా యోజన ద్వారా లోన్‌లను పొందవచ్చు.

❍ వ్యవసాయేతర రంగానికి చెందిన వ్యాపార ప్రణాళికలకు మాత్రమే ఈపథకం వర్తిస్తుంది.

❍ ఈ పథకం కింద 10లక్షల వరకు లోన్‌లను పొందవచ్చు.

**11. భారతదేశంలో నిరుద్యోగం మరియు పేదరికం అంచనాలు ఈ క్రింది వానిలో వేటి ఆధారంగా ఉంటాయి.**

ఎ. ఎన్ఎస్ఎస్ఓ కుటుంబ ఆదాయ సర్వే
బి. సిఎస్ఓ గృహ వినియోగ వ్యయ సర్వే
సి. ఎన్ఎస్ఎస్ఓ గృహ వినియోగ వ్యయ సర్వే
డి. ప్రణాళికా సంఘం గృహ వినియోగ వ్యయ సర్వే
జవాబు : సి

❍ వివరణ : నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్-ఎస్ఓ) ఐదు సంవత్సరాల వ్యవధిలో కుటుంబాల గృహ వినియోగ వ్యయం సర్వే ఆధారంగా పేదరికం, నిరుద్యోగ అంచనాలను నిర్వహిస్తోంది.

❍ భారతదేశంలో పేదరికానికి గల కారణాలు.
1) జనాభా విస్ఫోటనం (2) నిరుద్యోగం
(3) తక్కువ స్థాయి వ్యవసాయ ఉత్పాదకత
(4) తక్కువ ఆర్థికాభివృద్ధి రేటు మొదలైనవి.

❍ భారతదేశంలో పేదరిక రేఖ అంచనా వినియోగ వ్యయంపై ఆధారపడి ఉంటుంది.

❍ అలఘ్ కమిటీ (1979), టెండూల్కర్ కమిటీ (2009), లక్డావాలా కమిటీ (1993), రంగరాజన్ కమిటీ (2012) మొదలైనవి పేదరికం అంచనా మరియు నిర్మూలనకు సంబంధించిన ముఖ్యమైన కమిటీలు.

**12. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కనీసం ఒక ఆర్థిక సంవత్సరంలో కుటుంబ పెద్దల సభ్యులకు కనీస వేతనాలతో ఉపాధి కోసం చట్టపరమైన హామీని అందిస్తుంది. అవి ఎన్ని రోజులు?**

ఎ. 80 రోజులు బి. 90 రోజులు
సి. 100 రోజులు డి. 110 రోజులు.
జవాబు : సి.

❍ వివరణ : ఈ పథకం ద్వారా పబ్లిక్ వర్క్స్‌కు సంబంధించి, నైపుణ్యం లేని మాన్యువల్ పనులు చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లోని సభ్యులకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించబడుతుంది.

❍ దీర్ఘకాలిక పేదరికానికి గల కారణాలను పరిష్కరించే క్రమంలో ఈ పథకంను రూపొందించారు.

❍ లబ్ధిదారుల్లో మూడోవంతు మంది మహిళలు ఉండే విధంగా జాగ్రత్త పడుతుంది.

❍ ఈ విధాన రూపకల్పనలో అత్యంత ముఖ్యమైన భాగం, ఏ గ్రామీణ వ్యక్తి అయినా డిమాండ్ చేసిన 15 రోజుల లోపు పనిని పొందడానికి చట్టబద్ధంగా హామీ పొందడం, లేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వడం ఉంటుంది.

**13. 2019, ఆర్థిక సర్వే ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువున ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఉన్న రాష్ట్రం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. మహారాష్ట్ర బి. మధ్యప్రదేశ్
సి. బీహార్ డి. ఉత్తర్రప్రదేశ్
జవాబు : డి

వివరణ : దారిద్ర్యరేఖకు దిగువున ఎక్కువ సంఖ్యలో ఉత్తరప్రదేశ్‌లో ఉన్నారు. 2011-12లో ప్రతి లక్షమందిలో 598.19 మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారు.

❍ బీహార్‌లో 358.15, మధ్యప్రదేశ్‌లో 234.04, మహారాష్ట్రలో 197.92, పశ్చిమబెంగాల్‌లో 184.98 మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారు.

❍ 2004-05 నుండి 2011-12 వరకు తలసరి ఆదాయం 6.7% పెరగగా పేదరికం 2.2%కి తగ్గింది.

❍ 2011-12లో పేదరికపు రేఖకు దిగువున ఉన్నవారు 21.9%గా ప్రణాళికా సంఘం అంచనా వేసింది. ఇదే కాలంలో నెలసరి తలసరి వినియోగ వ్యయం గ్రామాల్లో రూ. 816 మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 1000గా అంచనా వేయబడింది.

❍ జాతీయ బహుమితీయ పేదరిక సూచిక 2021 ప్రకారంగా, బీహార్, జార్ఖండ్ ఉత్తర ప్రదేశ్‌లు పేద రాష్ట్రాలుగా అవతరించాయి.



❍ అత్యధిక పోషకాహార లోపం ఉన్న పేదవారు, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ తర్వాత బీహార్‌లో ఉన్నారు.

❍ పాఠశాల విద్యను కోల్పోయిన జనాభాశాతం, పాఠశాల హాజరుశాతం, ఆరోగ్యాన్ని కోల్పోయిన జనాభా, వంట ఇంధనం, విద్యుత్ లేని జనాభా శాతం విషయానికొస్తే బీహార్ అధ్వాన్నంగా ఉంది.

❍ బహుమితీయ పేదరిక సూచిక 2021 ప్రకారం బీహార్‌లో 51.91% పేదలున్నారు.జార్ఖండ్‌లో 42.16%, ఉత్తరప్రదేశ్‌లో 37.79%, మధ్యప్రదేశ్‌లో 36.65% మేఘాలయలో 32.67% ఉన్నారు.

❍ అత్యల్ప పేదరికాన్ని నమోదు చేసిన రాష్ట్రాలు : కేరళ 0.71%, గోవా 3.76%, సిక్కిం 3.82%, తమిళనాడు 4.89%, పంజాబ్ 5.59% పేదవారున్నారు.

❍ ఎక్కువ పేదవారున్న కేంద్ర పాలిత ప్రాంతాలు : దాద్రా మరియు నాగర్ హవేలి 27.36%, జమ్ము & కాశ్మీర్, లడఖ్-12.58%, చండీఘడ్ 5.97%గా ఉన్నారు. తక్కువ పేదవారున్న కేంద్రపాలిత ప్రాంతాలు : పుదుచ్చేరి 1.72%, లక్షద్వీప్ 1.82%, అండమాన్, నికోబార్ దీవులు 4.30%, ఢిల్లీ 4.79%గా ఉన్నారు.

**14. 2011-12 లెక్కల ప్రకారము భారతదేశంలోని ఒక వ్యక్తికి దారిద్ర్యరేఖ, గ్రామీణ ప్రాంతాలకు నెలకు ఎంత మొత్తాన్ని నిర్ణయించింది?**

ఎ. రూ. 786 బి. 687
సి. రూ. 816 డి. రూ.1000
జవాబు : సి

**15. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌కు సంబంధించి సరైన అంశాన్ని ఈ క్రింది వానిలో గుర్తించండి**

ఎ. ఈ సంస్థ మొదటిసారిగా 1965లో పునర్వ్యవస్థీకరించబడినది.
బి. ఇది వ్యవసాయ పరిశోధన మరియు విద్యాశాఖ, వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వశాఖ
సి. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.
డి. పైవన్నీ జవాబు : డి

❍ వివరణ : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) ఇన్‌స్టిట్యూట్‌లు దేశవ్యాప్తంగా 101 ఉన్నాయి. మరియు 71 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.

❍ ఐకార్ (ఐసిఎఆర్) మొదటిసారిగా 1965లో పునర్వ్యవస్థీకరించబడినది.

❍ ఇది ఒక స్వయంప్రతిపత్తి సంస్థ

❍ దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ.

**16. ఆదాయం మరియు వినియోగ స్థాయిల ఆధారంగా పేదరికాన్ని ఈ క్రింది పద్ధతుల్లో ఏ పద్ధతి ద్వారా కొలుస్తారు?**

ఎ. పేదరికపరిమితి బి. పేదరిక రేఖ
సి. పేదరికం పట్టీ డి. తలసరి ఆదాయం
జవాబు : బి

❍ వివరణ : పేదరిక రేఖ అనేది ఆదాయం మరియు వినియోగస్థాయిల ఆధారంగా పేదరికాన్ని కొలిచే పద్ధతి.

❍ ఆర్థిక సహాయం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు అవసరమయ్యే ప్రజానీకాన్ని గుర్తించడంలో ఈ పద్ధతి తోడ్పడుతుంది.

❍ దారిద్ర్యరేఖ దేశ, దేశానికి మారుతుంది. ప్రతి ప్రాంతంలో జీవన వ్యయం, ఆర్థిక పరిస్థితులను ప్రతిబింబిస్తుంది.

❍ భారతదేశంలో, జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) నిర్వహించిన వినియోగ వ్యయ సర్వేల ఆధారంగా నీతి ఆయోగ్ ద్వారా దారిద్ర్య రేఖను నిర్ణయిస్తారు. ఇంతకుముందు ప్రణాళికా సంఘం నిర్ణయించేది.

❍ అంతర్జాతీయంగా, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ దారిద్ర్యరేఖను రోజుకు 1.90 డాలర్లగా (2015 నాటికి) నిర్వచించింది. ప్రస్తుతం 2.15 డాలర్లకు తీసుకొని పేదరికాన్ని అంచనా వేస్తోంది.

❍ పేదరికం యొక్క ఖచ్చితమైన అంచనా, ఆర్థిక విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది.

**17. భారతదేశంలో పేదరికానికి సంబంధించి సరైన అంశం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. 1990లో భారతదేశంలోని పేదల సంఖ్య 1940 లో ఉన్న భారతదేశంలోని మొత్తం జనాభాకు సమానం.
బి. పట్టణ పేదరికం కంటే గ్రామీణ పేదరికం గణనీయంగా తగ్గినది.
సి. 2022 సంవత్సరంలో భారతదేశంలో పేదరికంలో ఉన్న పురుషులు 38 మిలియన్లు. పేదరికంలో ఉన్న స్త్రీలు 45 మిలియన్లు.
డి. పైవన్నీ సరైనవి. జవాబు : డి

వివరణ :

❍ 1974-75 నుండి 2004-05 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని పేదల సంఖ్య 261.3 మిలియన్ల నుండి 170.3 మిలియన్లకు తగ్గింది.

❍ పట్టణ ప్రాంతాల్లో పేదల సంఖ్య 60 మిలియన్ల నుండి 68.2 మిలియన్లకు పెరిగింది.

❍ పట్టణ పేదరికం మొత్తం పేదరికంలో 25%గా ఉంది.

❍ బహుమితీయ పేదరిక సూచిక ప్రకారం పేదరికం 2005-06లో 55.1% నుండి 2019-21 నాటికి 16.4%కి పడిపోయింది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# విద్యుత్ ఛార్జీల పెనుభారాన్ని తగ్గించండి

**6 నెలల్లో ప్రజల పై 1585 కోట్ల విద్యుత్ భారం**
**విద్యుత్ ఛార్జీల పెనుబారాన్ని తగ్గించేంత వరకు పోరాటాలు ఆగవు**
**ప్రజల పక్షాన పోరాటాలు చేస్తాం.. వెన్నంటి ఉంటాం**
**మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**



ర్యాలీ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై పెను భారం వేసిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆళ్లగడ్డలో వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తల ఆధ్వర్యంలో వైకాపా కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో ఏడి కార్యాలయానికి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ కార్యాలయంలో ఏఈలు వెంకట కృష్ణయ్య, షాజహాన్ భాషలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేమీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీ లను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబునా యుడు


ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల్లో హామీ ఇచ్చారని మరి ఇప్పుడు ఆ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక పథకాన్ని ఇప్పటికీ అమలు చేయలే కపోయారు అన్నారు. 200 యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామ ని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తుకు చేశారు. ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతన్నలకు గిట్టుబాటుధరను కల్పించండని రైతన్నలు రోడ్డునెక్కారని, టీడీపీ కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో దారుణంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెన్షన్ల పరిశీలన పేరుతో అనేక పెన్షన్లను తొలగించే ప్రక్రియను చేపడుతున్నారని ఇది సరికాదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కట్టేదని నేడు కూటమి ప్రభుత్వ హాయాంలో రైతులే కట్టుకోవాల్సి వస్తుందన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ వైకాపా నాయకులు షేక్ బాబూలాల్,ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు గంధం రాఘవరెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, డా.శీలం సురేంద్రనాథ్ రెడ్డి,గంగుల రామిరెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, బత్తుల కృష్ణయ్య యాదవ్, కొంకల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గో గ్రీన్ షాపును ప్రారంభించిన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజల ఆరోగ్యానికి పర్యావరణ వినాశనానికి కారణమవుతున్న ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో రాష్ట్ర మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ చేపట్టిన నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి మద్దతుగా బనగానపల్లె పట్టణం ఆస్థానం వద్ద పర్యావరణానికి హానికరం కానీ భూమిలో త్వరగా కరిగిపోయే బయో డిగ్రేడబుల్ ప్రొడక్టుతో జయ రామిరెడ్డి, భాస్కర్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన గోఓ గ్రీన్ బనగానపల్లె షాపును ఇందిరమ్మ ప్రారంభించారు.

**ప్లాస్టిక్ నిర్మూలన ర్యాలీని విజయవంతం చేయండి – బి.సి ఇందిరమ్మ**

: ప్లాస్టిక్ నిర్మూలనకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు బనగానపల్లె పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఆస్థానం మీదుగా పెట్రోల్ బంకు నుండి కాలేజి


షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్లాస్టిక్ నిర్మూలనకు అందరి సహకారం అందించాలని బి.సి ఇందిరమ్మ పిలుపునిచ్చారు.

# గైర్హాజరైన అధికారులపై శాఖా పరమైన చర్యలు

**– ఎంపీడీఓ గోపీకృష్ణ**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :**

ప్రతి మూడు నెలలకు ఒకసారి మండలంలోని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలపై జరిగే సర్వ సభ్య సమావేశానికి వారం రోజులు మందుగానే సమాచారం ఇచ్చినా గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులకు, వారి శాఖల అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీఓ గోపీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశాన్ని మండల అధ్యక్షురాలు సువర్ణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి పనుల నివేదికలను సమావేశానికి తీసుకురావాలని ఆయా శాఖల అధికారులకు చెప్పినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ మేరకు అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అధికారులు సమావేశానికి రాకుండా వారి కింది స్థాయి సిబ్బందిని సమావేశానికి పంపిస్తే ప్రజా ప్రతినిధులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

అడిగే ప్రశ్నలకు వారు సమాధానాలు చెప్పలేకపోతున్నారని అన్నారు. మండల శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు గడిచిన మూడు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికలను, ప్రణాళికలను సమావేశంలో చదివి వినిపించారు. కెసి కెనల్ కింద రబీలో పంటలు సాగు చేశామని రబీ కాలం ముగిసే వరకు నీరు అందించాలని తూడిచెర్ల గ్రామ సర్పంచు బాలమద్దిలేటి కెసి కెనాల్ అధికారులను కోరారు. ఈ మేరకు కెసి కెనల్ ఏఈ శ్రీనివాస్ నాయక్ ప్రస్తుతం నీరు తక్కువగా ఉన్నాయని సమాధానం ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంది పంటకు గతంలో క్వింటా రూ.9 వేలు ధర ఉండేదని ప్రస్తుతం మద్దతు ధర తగ్గిందని ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.7550లు అందిస్తుందని తెలిపారు. కంది పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రాలలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు మాట్లాడుతూ నీటి సమస్య ఏదైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, గత మూడు నెలల్లో చెప్పిన ఆయా గ్రామాల్లో పైపు లైన్ పనులు పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఏఈ బషీర్ అహమ్మద్, డిప్యూటి తహశీల్దార్ నాగన్న, మైనర్ ఇరిగేషన్ ఏఈ గౌతమ్, ఆర్ అండ్ బి ఏఈ మనోహర్, వెలుగు ఏపీఎం అంబమ్మ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ గౌరీబాయి, గృహ నిర్మాణ శాఖ ఏఈ జ్యోతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి -జిల్లా ఏడిఏ

**-మండలంలోశనగ,మొక్కజొన్న పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని పోలకల్ గ్రామంలోని శుక్రవారం శనగ, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు సాలురెడ్డి, జిల్లా వనరులకేంద్రం ఏడిఏ ఎం.గిరీష్,మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్‌తో కలిసి శనగ మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఏడిఏ మాట్లాడుతూ ప్రస్తుతం శనగ పంటలో ఎండు తెగులు,తుప్పు తెగులు, బూడిద తెగులు గమనించడం జరిగినది. దీని నివారణకు కాంటాఫ్ 2 మిలీ/లీటరు కార్బెండేజిం 3గ్రా/లీటరు మరియు 13.0.45 లేదా 19.19.19 గ్రా/లీటరు ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకోవాలని ఏడీఏ తెలిపారు. ఈ విధంగా పిచికారి చేయడము వలన గింజ సైజ్ పెరిగి గట్టిపడి తలుశాతం తగ్గు తుందన్నారు. తెలియజేశారు. ప్రస్తుతంవున్న జొన్న, మొక్కజొన్న, శనగ పంటలో పాటించవల సినసస్యరక్షణ చర్యలు మరియు మెలకువలను రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ, ఆర్.ఎస్కె సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.


మండలంలో రబీ సీజన్ పంటలను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి



రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న తహసీల్దారు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నబోధనం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలపై గ్రామ సభల్లో రైతుల నుంచి అందుతున్న ఆర్జీలు అన్నింటిని పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మద్దిలేటి, విఆర్‌ఓలు వెంకట్రామిరెడ్డి, షోయబ్, సాయినాథ్, సర్వేయర్ రజావలి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన

**కృష్ణగిరి మేజర్‌న్యూస్ :** పోతుగల్లు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూసదస్సులకు మంచి స్పందన లభించింది. గ్రామం లోని పంచాయితీ కార్యలయంలో మండల ప్రత్యేక అధికారి ఎ. నూకరాజు, డిప్యూటి తాహసీల్ధార్ లక్ష్మణ్ రాజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులు తరలివచ్చి తమ రెవెన్యూ సమస్యలను విన్నవించారు. 125 మంది తమ భూసంబదమైన సమస్యలను వివరించాగా అం దుకు తగిన రిసిప్టులను అధికారుల నుంచి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్లు సాగు నీటి సంఘం అధ్యక్షులు ఇ. సోమలింగన్న గౌడు, సర్పంచు టి. వాణి శ్రీ, ఇంకా పలువురు నాయ కులు, పోతుగల్లు,బి.ఎర్రబాడు, గుండ్ల మల్లాపురం గ్రామల ప్రజలు పాల్గోన్నారు.



## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రీసర్వేలలో జరిగి పొరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ విష్ణు ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో భూ సర్వే గ్రామ సభనిర్వహించారు. గ్రామంలో ఈ సభకు రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు. మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజల తో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ విష్ణు ప్రసాద్

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా జి.శాంతికళ


బాధ్యతలు చేపడుతున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**

కర్నూలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణిగా డాక్టర్ పి.శాంతికళ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఆరోగ్య శాఖ అధికారి పనిచేస్తున్న భాస్కర్ బదిలీపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో కడప జిల్లా జమ్ములమడుగులో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేస్తున్న ఆమెను ఇక్కడకు పదోన్నతిపై బదిలీ చేశారు. దీంతో ఆమె శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వివిధ విభాగాల అధికారులు ఆమెకు స్వాగతం పలికారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

# సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

## – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పోలీసు సిబ్బందితో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 1వతేదీ వరకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల పట్ల మర్యాదగా, సహనంతో వ్యవహరించాలన్నారు. ఫిజికల్ మెజర్‌మెంట్, ఎఫిషియన్సీ పరీక్షలను ప్రణాళికబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఏమైనా సందేహాలు, సమస్యలుటటే పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. పరీక్షల రిక్రూట్‌మెంట్ పూర్తయ్యే వరకు అందరూ బాగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుసేన్‌పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణమోహన్, జిల్లా పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్లు, డీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఫిన్ టేస్ట్ ఎలా ఉందమ్మా?

## – అన్న క్యాంటీన్ల ఆహార నాణ్యతపై కమిషనర్ ఆరా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** టిఫిన్ టేస్ట్ ఎలా ఉందమ్మా? అంటూ అన్న క్యాంటీన్ల వద్ద అల్పాహారం చేస్తున్న జనాన్ని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సరగా పలకరించి, అల్పాహార రుచి, నాణ్యతలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్దనున్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. అన్న క్యాంటీన్ల వద్ద ఎప్పటికప్పుడు స్వచ్ఛత పనులు చేపట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పేదలకు మూడుపుటలా రుచికరమైన భోజనం అందించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు. తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని, రోజువారి వివరాలను ప్రభుత్వానికి పంపిస్తున్నామని కమిషనర్ తెలిపారు.


ఆరా తీస్తున్న కమిషనర్

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
నందు ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఈ క్రింది మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లా :
● గూడూరు ● నందవరం ● చిప్పగిరి ● పత్తికొండ(రూరల్)
● ఆస్పరి(రూరల్) ● కోసిగి(రూరల్) ● మంత్రాలయం ● కౌతాళం
నంద్యాల జిల్లా:
● నంద్యాల(రూరల్) ● నంద్యాల(బొమ్మలసత్రం)
● నంద్యాల(లీగల్) ● గోస్పాడు ● నందికొట్కూరు(రూరల్)
● పగిడ్యాల ● బనగానెపల్లె(టౌన్) ● బనగానెపల్లె(రూరల్)
● ఆత్మకూరు(టౌన్) ● ఆత్మకూరు(రూరల్) ● మహానంది(రూరల్)
●సంజామల ●రుద్రవరం
ఆసక్తి గలవారు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు:
బ్రాంచ్ మేనేజర్‌సెల్: 9704343933.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

## – ప్రజలపై భారం మోపిన కూటమి ప్రభుత్వం – మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** పెంచిన విద్యుత్‌చార్జీలను వెంటనే తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ కూడలిలో మాజీ సీఎం మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యకత చేసి రెండునిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భారీ ర్యాలీతో బయల్దేరి నాలుగు స్తంభాల కూడలిలో ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలోపే దాదాపుగా నవంబర్, డిసెంబర్ నెలలో కరెంట్ బిల్లులు దాదాపుగా 15,400 కోట్లు పెంచి ప్రజల మీద భారం పెట్టారు. సంపద సృష్టిస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్తికొండ సభల్లో మాట్లాడిన విషయాలను గుర్తు చేస్తూ, సంపద అంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, చేయని పక్షంలో ప్రతి పక్షం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

ప్రభుత్వం మెడలు వంచి పనిచేపిస్తామన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో ఏడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నారాయణ దాసు, మండల కన్వీనర్ కారం నాగరాజు, మాజీ సర్పంచు, సోమశేఖర్, వైసీపీ నాయకులు,బనగాని శ్రీనివాసులు, ఎంపిటిసి నెట్టేకల్, సర్పంచు శ్రీరాములు, కోలంట్ల, నాగరాజు, కేశవరెడ్డి, వైఎస్సార్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ల పరిశీలన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి పర్యవేక్షించారు. శుక్రవారం టెక్కె మార్కెట్‌యార్డులోని ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గోడౌన్లకు వేసిన సీళ్ళను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పపరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం ఏశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డీఆర్వో


ఈవీఎం గోడౌన్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

రాముునాయక్, ఆర్డీవో విశ్వనాథ్, ఎన్నికల విభాగపు తహశీల్దార్ జయ ప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్, వైయస్సార్‌సీపీ తరపున సాయిరాంరెడ్డి, సీపీఎం తరపున నరసింహులు, బీజేపీ తరపున కశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు అని లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నగరంలోని నైస్ కంప్యూటర్ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

# నూతన వాహనాలను ప్రారంభించిన కర్నూలు ఎంపీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా పోలీసుశఖాఖు ఎంపీ ల్యాడ్స్ నిధులతో పోలీసు శాఖకు రెండు బొలెరో వాహనాలను కేటాయించారు. ఈ వాహనాలను శుక్రవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తగా రాత్రి వేళ్లలో పోలీసు గస్తీని పటిష్టం నిర్వహించడం వల్ల ద్వారా నేర నియంత్రణకు చెక్ పెట్టాలనే ఉద్ధేశ్యంతో శాంతి,భద్రతల పరిరక్షణలో బాగంగా ఎమర్జెన్సీ సమయాల్లో వినియోగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుసేన్‌పీరా, ఎఆర్‌అడిషనల్ ఎస్పీ క్రిష్ణమోహన్, ఏఆర్ డీఎస్పీ భాస్కర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ ప్రసాద్, ఆర్ఐ నారాయణ పాల్గొన్నారు.


వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

## రెవెన్యూ సదస్సులకు దూరంగా

# గిరిజన గ్రామాలు


అధికారులు కోసం నారపురెడ్డి చెంచు గూడెం లో ఎదురుచూస్తున్న గిరిజనులు

**గిరిజన ప్రజలకు అవి చేస్తున్నాము ఇవీ చేస్తున్నాము అని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్న,జిల్లా అధికారులు గిరిజన గ్రామాల వైపు ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాము అని చెప్తున్న మండల స్థాయి అధికారులు గిరిజనుల గ్రామాల వైపు కనీసం తొంగిచూడం లేదనే విమర్శలు బండి ఆత్మకూరు మండలంలో వినిపిస్తుంది.నిత్యం పక్కన పెడితే, ఉన్నత అధికారులు వచ్చినప్పుడు మాత్రమే వచ్చే మండల రెవెన్యూ అధికారులు ఇప్పుడు ఏకంగా రెవెన్యూ సదస్సులకు గిరిజన ప్రజలను దూరం చేసేశారు.**

- **గిరిజన గ్రామాలు వైపు తొంగిచూడని రెవెన్యూ అధికారులు**
- **మొన్న నెమళ్ళకుంట, నేడు నారపురెడ్డి కుంట**
- **గిరిజనులకు అందని రెవెన్యూ సదస్సులు**

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా అడవి బిడ్డలకు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే మాట పక్కన పెడితే ,కనీసం సదస్సుల సమాచారం కూడా లేకపోవడం గిరిజనుల అభివృద్ధిపై మండల అధికారులు ఉన్న శ్రద్ధ తెలుస్తుంది. ఈనెల 11న లింగాపురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో, మధ్యాహ్నం జి.సి పాలెంలో నిర్వహించి నెమళ్ళకుంట గిరిజనులను మరిచారు. నిన్న నారాయణపురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మధ్యాహ్నం చిన్నదేవలాపురం గ్రామంలో నిర్వహించి నారపురెడ్డి అడవి బిడ్డల సమస్యలను మరిచారు. గిరిజన గ్రామాలలో గత ప్రభుత్వాలు రిజర్వ్ ఫారెస్ట్ భూమలకు పట్టాలు ఇచ్చారని కొందరికి ఆన్లైన్ నందు నమోదు అయ్యాయని, మరి కొందరికి భూ సమస్యలు ఉన్నట్లు గిరిజనులు తెలిపారు. అధికారులు తమ గూడెంకి వస్తారని అనుకున్నామని నారాయణపురం నుండే వెనుతిరగడంతో తమ సమస్యలపై అధికారులకు చిత్తశుద్ధి లేదని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం నారాయణపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో 7 అర్జీలు వచ్చాయని తహసిల్దార్ పద్మావతి తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని వారు అర్జీదారులకు సూచించారు. శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, విఆర్‌ఓ రాజు, గ్రామ సర్వేయర్ రేణుకా తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల ప్రత్యేక అధికారి రహమాన్, తహసీల్దారు పద్మావతి